ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 316 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

### ఉద్యోగులు, పింఛనర్లకు

# ప్రభుత్వం శుభవార్త

## నగదు రహిత చికిత్స పథకానికి కేబినెట్ ఆమోదం

త్వరలో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లకు డిజిటల్ ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు

60 ఏళ్లలోపు ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే రూ.10 లక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా సాగింది. మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 60 ఏళ్లలోపు ఉద్యోగి చనిపోతే రెగ్యులర్ బెనిఫిట్లు వచ్చేలా చర్యలు ఉంటాయని అదనంగా రూ.10 లక్షలు వచ్చేలా స్కీమ్ తెస్తున్నామని మంత్రి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. 17.7 లక్షల మంది ఉద్యోగులు, పింఛనర్లకు డిజిటల్ హెల్త్ ఎంప్లాయ్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. 1998 వ్యాధులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 652 ఆస్పత్రుల్లో చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు.

రాబోయే 2-3 రోజుల నుంచి ఎంప్యానల్ ఆస్పత్రుల్లో చికిత్సకు అవకాశం కల్పిస్తామన్నారు. ఉద్యోగుల బేసిక్ పే నుంచి 1.5 శాతం ట్రస్టుకు జమ అయ్యేలా ..మిగతా 2లో



# హైదరాబాద్‌లో వర్షం

## తెలంగాణలో ఈదురుగాలుల బీభత్సం

భాగ్యనగరంలో మోస్తరు వర్షం

ద్రోణి ప్రభావంతో పలు జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వానలు

వచ్చే 2 రోజులు ఇదే పరిస్థితి అంటున్న వాతావరణ కేంద్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నగరంలోని ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, గాంధీనగర్, అంబర్ పేట్, బర్కత్‌పురా, చంపాపేట్, సైదాబాద్, కర్మన్‌ఘాట్, అబిడ్స్, బషీర్‌బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. మేడ్చల్ జిల్లాలో ఈదురుగాలులు : మేడ్చల్ జిల్లాలో ఉదయం నుంచి పొడిగా ఉన్న వాతావరణం మధ్యాహ్నం కాగానే ఒక్కసారిగా మబ్బులతో కమ్ముకుంది. వేగంగా ఈదురు గాలులు వీచి భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్ పరిసరాలైన హయత్‌నగర్,పెద్ద అంబర్‌పేట్ లాంటి పలు చోట్ల వాన చినుకులు నేలను తాకాయి. రాబోయే మూడు రోజుల పాటు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి ..మిగతా 2లో

# రాహుల్ గాంధీని తప్పించాలి!



ఇండియా కూటమిలో నాయకత్వ మార్పు?

ఏ ఎన్నికల్లోనూ గెలవలేదని విమర్శలు

తెరపైకి స్టాలిన్, మమత బెనర్జీల పేర్లు

డీఎంకే చీఫ్ బెటరన్న మణిశంకర్ అయ్యర్

2

### సృష్టి కేసులో డాక్టర్ నమ్రతను


# ఈడీ కస్టడీకి అనుమతి

సృష్టి కేసులో డాక్టర్ నమ్రతను రెండు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది.



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

సృష్టి కేసులో అరెస్టైన డాక్టర్ నమ్రతకు సంబంధించిన దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సరోగసీ పేరిట అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో నమోదు చేసిన మనీలాండరింగ్ కేసులో ఆమెను రెండు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదిన ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయ అధికారులు ఐదు రోజుల కస్టడీ కోరగా, కోర్టు రెండు రోజులపాటు మాత్రమే అనుమతించింది. నేటి నుంచి రెండు రోజుల పాటు ఈడీ అధికారులు డాక్టర్ నమ్రతను తమ కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. సరోగసీ ..మిగతా 2లో



### తెలంగాణలో జనసేన పార్టీ

# బలోపేతం..

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం

పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడి

ఈ నెల 26 నుంచి 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం

జిల్లాలు, లోక్ సభ సభ్యుల వారీగా ఇన్‌ఛార్జుల నియామకం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జనసేన ..మిగతా 2లో

### బాల్క సుమన్ బెయిల్ పిటిషన్‌పై

# విచారణ వాయిదా

## కోర్టు తీర్పుపై ఉత్కంఠ!

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు కోర్టు మెట్లెక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయించిందని ఆరోపిస్తూ దాఖలైన బెయిల్ పిటిషన్‌పై ఈరోజు కోర్టులో కీలక విచారణ జరిగింది. అయితే, ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసు యంత్రాంగం గడువు కోరడంతో, న్యాయస్థానం తదుపరి వాదనలను రేపటికి వాయిదా వేసింది. ప్రస్తుతం ఆయన మంచిర్యాల జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ క్యాతనపల్లిలో చెలరేగిన రాజకీయ సెగలే ఈ అరెస్టుకు ప్రధాన కారణమయ్యాయి. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థులు స్పష్టమైన మెజారిటీ సాధించినప్పటికీ, చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో అధికార పార్టీ ఆటంకాలు సృష్టించిందని సుమన్ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును, ..మిగతా 2లో





### ఆ విషయంలో

# బీఆర్ఎస్ ఫెయిల్

## జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం: కవిత

జోగులాంబ గద్వాల జిల్లాలో

రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత

భవిష్యత్తులో జోగులాంబ జిల్లా నుంచే కార్యక్రమాలు చేపడతామని హామీ

నడిగడ్డను బీఆర్ఎస్ మోసం చేసిందన్న కవిత

2



# ఉద్యోగులు, పింఛనర్లకు ప్రభుత్వం శుభవార్త

మొదటి పేజీ తరువాయి...

చర్యలుంటాయన్న పొంగులేటి ఉద్యోగుల నుంచి రూ.528 కోట్లు ట్రస్టు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఉద్యోగులతో సమానంగా ప్రభుత్వం కూడా రూ.528 కోట్లు ట్రస్టుకు జమ చేస్తుందని అన్నారు. సీఎస్, సభ్యుల ఆధ్వర్యంలో ట్రస్టు నిర్వహణ ఉంటుందని స్పష్టం చేశారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర ఛైర్మన్‌గా నోరి దత్తాత్రేయ, శ్రీనాథ్‌రెడ్డి సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదనంగా మరో ఇద్దరు అధికారులతో అత్యున్నత కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతానికి 7.56 లక్షల మంది ఉద్యోగులు, పింఛనర్లు ఉన్నారని, ఆరోగ్య భద్రత, ప్రమాదాల విషయంపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని పొంగులేటి ప్రకటించారు. ఉద్యోగులు, పింఛనర్లకు భారం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఆస్పత్రుల్లో మెరుగైన వసతుల కల్పన : మండల, జిల్లా కేంద్రాల్లోని ఆస్పత్రుల్లో మెరుగైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్ర వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చుతున్నట్లు పేర్కొన్నారు.

మంజీరా, ఉస్మాన్‌సాగర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు వందేళ్ల క్రితం నిర్మించారని, వాటికి సంబంధించిన పైప్‌లైన్ల ఏర్పాటుకు నిర్ణయించినట్లు పొంగులేటి తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం టేకోవర్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మెట్రో ఫేజ్-1తో పాటు ఫేజ్-2, 3లను కేంద్ర ప్రభుత్వ వాటాతో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మెట్రో ఫేజ్-1ను మార్చి 31లోపు టేకోవర్ చేసుకోనున్నట్లు వెల్లడించారు.

ముఖ్యంగా భేటీలో మార్చి 16 నుంచి 30 వరకు శాసనసభ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళికతో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చించారు. హైదరాబాద్ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

2027లో జనగణన ప్రక్రియ : కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించింది. రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపట్టనున్నారు. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు.

### ఆ విషయంలో

# బీఆర్ఎస్ ఫెయిల్

## జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం: కవిత

**జోగులాంబ గద్వాల జిల్లాలో రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత**

**భవిష్యత్తులో జోగులాంబ జిల్లా నుంచే కార్యక్రమాలు చేపడతామని హామీ**

**నడిగడ్డను బీఆర్ఎస్ మోసం చేసిందన్న కవిత**

**గద్వాల ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు. కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు. జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు. సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు. నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వాలతో పని చేయించడం కోసమే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమిచ్చినా తీసుకోవాలని, కానీ పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ మీకోసం కొట్లాడే జాగృతి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఈ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.

# సృష్టి కేసులో డాక్టర్ నమ్రతను ఈడీ కస్టడీకి అనుమతి

మొదటి పేజీ తరువాయి...

కేంద్రం నిర్వహణలో ఆర్థిక అక్రమాలు, విదేశీ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. భారీ మొత్తంలో డబ్బులు సేకరించి, హవాలా మార్గంలో విదేశాలకు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తోంది. హవాలా లావాదేవీలు, అనధికారిక నిధుల బదిలీలు, విదేశీ ఖాతాల వివరాలు, సహచరుల పాత్ర వంటి అంశాలపై ఈడీ ప్రశ్నించనున్నట్లు సమాచారం. డబ్బు సేకరణ విధానం, లబ్ధిదారులు, ఆర్థిక ప్రవాహాలపై కీలక ఆధారాలు సేకరించేందుకు అధికారులు దర్యాప్తు వేగవంతం చేసినట్లు తెలుస్తుంది. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా మరిన్ని అరెస్టులు లేదా సీజ్ చర్యలు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# హైదరాబాద్‌లో వర్షం


మొదటి పేజీ తరువాయి...



యాసంగి పంటలు గోధుమ, మొక్కజొన్న పంటలు నేలకొరిగి తీవ్రంగా దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అర్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జోరుగా కురిసిన వర్షానికి అర్లి, అంతర్గావ్, గోమూత్రి, గుబిడి గ్రామాల్లో కోతకు వచ్చిన యాసంగి పంటలు చేతికి అందకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్తంభాలు నేలకూలాయి : జయశంకర్ భూపాలపల్లి మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో అకాల వర్షంతో జన జీవనం ఒక్కసారిగా స్తంభించింది. ఉరుములు మెరుపులతో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. కాళేశ్వరంలో గాలి వానకు పలుచోట్ల చెట్లు నేలకూలాయి. వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు నేలకూలడంతో తీగలు తెగిపడ్డాయి. ఊహించని వర్షం కారణంగా మిర్చి పంట సాగు చేస్తున్న రైతులు పంట నష్టం వాటిల్లిందని ఆవేదన చెందుతున్నారు.

తెగిపడిన విద్యుత్ తీగలు : మరోవైపు సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దుబ్బాక పట్టణంలో వర్షం బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లోని చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపడటంతో పట్టణమంతా విద్యుత్ నిలిచిపోయింది. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉరుములు, మెరుపుల హోరుతో ప్రజలు కొంత భయాందోళనకు గురయ్యారు.



నిర్మల్‌లో వడగళ్ల వాన : జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, వడగళ్ల వాన కురిసింది. మెట్‌పల్లి, మల్లాపూర్ మండలాల్లో విద్యుత్ నిలిచిపోయింది. ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో మామిడి కాయలు రాలాయి. నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో వడగళ్ల వాన కురిసింది.

మందమర్రిలోనూ భారీ వర్షం : మంచిర్యాల జిల్లా మందమర్రిలోనూ అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. దట్టమైన మేఘాలు కమ్ముకుని భారీ ఈదురు గాలులతో వాన కురిసింది. దీంతో పలు చోట్ల రహదారులు జలమయం కావడంతో వాహదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

0.9 కిలో మీటర్ల ఎత్తులో మరో ద్రోణి : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మరాత్వాడ వరకు ద్రోణి ఒకటి సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. వెస్ట్ బెంగాల్ ప్రాంతం నుండి తూర్పు కోస్తా ఆంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో మరొక ద్రోణి ఈరోజు ఏర్పడినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది.

ఉరుములు, మెరుపులతో వర్షం : ఆదివారం నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలోని తీవ్ర అల్పపీడన ప్రాంతం నుంచి మధ్య తమిళనాడు అంతర్గత కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి ఈ రోజు బలహీన పడినట్లు తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

రేపు ఈ జిల్లాల వారు జాగ్రత్త : రేపు ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

# రాహుల్ గాంధీని తప్పించాలి!..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**



ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని దీటుగా ఎదుర్కోవడానికి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి కుంటినడకన సాగుతున్నది. ముఖ్యంగా కూటమి వైఫల్యానికి ఇంతవరకు దానికి నేతృత్వం వహించిన రాహుల్ గాంధీ వైపే ముఖ్య పార్టీలు వేలెత్తి చూపుతున్నాయి. ఇది ఏర్పడిన తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ ఇండియా కూటమి గెలిచిన పాపాన పోలేదన్న విషయాన్ని అవి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇండియా కూటమి నాయకత్వ మార్పుపై మరోసారి చర్చకు తెరలేచింది. విపక్ష ఇండియా కూటమికి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ సరిగ్గా సరిపోతారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ సోమవారం చేసిన వ్యాఖ్యలతో విస్తృతంగా చర్చ ప్రారంభమైంది. ఈ ప్రతిపాదనకు ఆ పార్టీలోని కొందరు సభ్యులు మద్దతు తెలుపగా, కాంగ్రెస్ ఉన్నత వర్గాలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ పదవి చేపట్టాలంటూ పలు పార్టీల నేతలు సూచించిన కొన్ని వారాల తర్వాత తాజాగా స్టాలిన్ పేరు తెరపైకి వచ్చింది.

స్టాలిన్ అయితే బెటర్

కూటమికి స్టాలిన్ నాయకత్వం వహించడం మేలు చేస్తుందని మణిశంకర్ అయ్యర్ సోమవారం పేర్కొన్నారు. 'ఒక్క తమిళనాడు సీఎం మాత్రమే 2029 ఎన్నికల్లో కూటమికి విజయాన్ని చేకూర్చగలరు' అని ఆయన గట్టిగా నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో 2029 ఎన్నికల లక్ష్యాన్ని సాధించడానికి దళపతి స్టాలిన్ కన్నా సరిగ్గా సరిపోయే నేత ఎవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇండియా కూటమి మనుగడకు మమతా బెనర్జీ కేంద్ర బిందువు అని అన్నారు. ఊరికే ఆ పదవిని పట్టుకుని ఉండకుండా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ చిన్న పార్టీలకు చెందిన ఎంకే స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ లేదా మరొకరికో ఆ పదవిని అప్పగించాలని సూచించారు.

మా నాన్నే సమర్థుడు

బీజేపీపై పోరాటానికి తమ పార్టీ అధినేత స్టాలినే నేతృత్వం వహించాలని డీఎంకే డిమాండ్ చేసింది. తమిళనాడులో కాంగ్రెస్ మిత్రపక్షంగా కొనసాగుతున్న డీఎంకే.. ఇండియా కూటమి నాయకత్వ మార్పును కోరుకుంటున్నది. పలు రాష్ట్రాలకు చెందిన నేతలు కూడా తన తండ్రి ఎంకే స్టాలిన్ కూటమికి నేతృత్వం వహించాలని కోరుతున్నారని ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ, ప్రజాపాలనలోనూ స్టాలిన్ ఒక ఉదాహరణగా నిలుస్తున్నారని ఆయన అన్నారు.

నాయకత్వ మార్పు జరగాల్సిందే

వరుస ఓటములతో కుదేలైన ఇండియా కూటమి ప్రస్తుత నాయకత్వాన్ని మార్చాల్సిందేనని పలు పార్టీలు తెగేసి చెబుతున్నాయి. నాయకత్వ మార్పునకు సంబంధించి అన్ని పార్టీలు చర్చలు జరపాల్సిన అవసరాన్ని శివసేన (యూబీటీ) ఉద్ఘాటించింది. 'కూటమిని ఏలేది స్టాలినా, మమతా బెనర్జీయా లేక మరొకరా అన్నది తర్వాత.. ముందు నాయకత్వ మార్పు గురించి కూటమిలో చర్చ జరగాలి' అని శివసేన పార్టీకి చెందిన సామ్నా ఎడిటోరియల్ ప్రశ్నించింది. కాగా, నాయకత్వ మార్పునకు సంబంధించి ఇంతవరకూ ఎలాంటి సమావేశం జరగలేదని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. మణిశంకర్ అయ్యర్ తన వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పారని అది తప్పు కాదన్నారు.

### బాల్క సుమన్

# బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి...

పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేపట్ట డంతో ఆయనపై కేసులు నమోదై జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సుమన్ అరెస్టును నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే బంద్ నిర్వహించడంతో కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

### తెలంగాణలో జనసేన పార్టీ

# బలోపేతం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ విభాగం ప్రకటన విడుదల చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

# కూలిన ఎయిర్ అంబులెన్స్.. జార్ఖండ్‌లో దుర్ఘటన

## ఫ్లైట్‌లో ఏడుగురు

**రాంచీ, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

రోగిని ఢిల్లీకి తీసుకుని వెళ్తున్న ఒక మెడికల్ చార్టర్డ్ విమానం జార్ఖండ్‌లో సోమవారం రాత్రి కుప్పకూలింది. రాంచీ నుంచి బయలుదేరిన ఈ విమానంలో ఒక రోగి, డాక్టర్ సహా ఏడుగురు ఉన్నారు. వీరందరూ మృతి చెంది ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఢిల్లీకి చెందిన రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించే ఈ బీచ్‌క్రాఫ్ట్ కింగ్ ఎయిర్ బీఈ9ఎల్ విమానం రాంచీ నుంచి రాత్రి 7.07 గంటలకు బయలుదేరినట్టు అధికారులు తెలిపారు. ఢిల్లీలో రాత్రి 10 గంటలకు ల్యాండ్ కావాల్సిన ఈ ఎయిర్ అంబులెన్స్ 7.34 గంటలకే ట్రాఫిక్ కంట్రోల్‌తో కమ్యూనికేషన్‌ను కోల్పోయింది. చాత్ర సమీపంలో సమారియాలోని కాసియటు అడవుల్లో విమానం కూలినట్టు అధికారులు గుర్తించారు. విమానంలో ఒక రోగి, డాక్టర్, పారామెడిక్, ఇద్దరు అటెండెంట్లు, పైలట్, కో-పైలట్ ఉన్నారు. విమాన ప్రమాదానికి గల కారణం తెలియరాలేదు.



# కిక్ బాక్సింగ్‌లో మెడల్ సాధించిన హారిక

## అభినందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పలువురు ప్రముఖులు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం)**

చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కలిగిన వారు రాణించేందుకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రులు హరీష్ రావు,సబితా ఇంద్రారెడ్డి,లు అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డినగర్ కు చెందిన పూజారి హారిక జీహెచ్ఎంసీ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో దేవ్ కిక్ బాక్సింగ్ లో శిక్షణ పొంది,జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిన సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి,టి.హరీష్ రావు,లను వారి నివాసంలలో పూజారి హారిక,వారి కుటుంబ సభ్యులు,కోచింగ్ స్టాఫ్ మర్యాదపూర్వకముగా కలిశారు.ఈ మేరకు హారికను వారు అభినందించారు.ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ 42కేజీల విభాగంలో ఒక గోల్డ్ మెడల్,రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించింది.ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో రెండవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్పులో కూడా మైనస్ 42 కేజీల ఉమెన్స్ భాగంలో గోల్డ్ మెడల్ సాధించింది.మెడల్స్ సాధించిన పూజారి హారికకు సబితా ఇంద్రారెడ్డి,హరీష్ రావు శాలువా కప్పి పూలబోకేతో ఘన సన్మానంతో అభినందించారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి,హరీష్ రావు,లు మాట్లాడుతూ.హరిక విజయానికి తల్లిదండ్రుల కృషిని,వారి కోచింగ్ స్టాఫ్ ను ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చారని అదేవిధంగా దేశ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ రాజ్,కొంపల్లి జగదీష్,భాస్కర్ నేత,వెంకటరమణ,సింహాద్రి,సునీల్,వేణు,అనిల్,అశోక్ కుమార్, రమేష్, ప్రవీణ్, సన్నీ, రిషి, నామాల రాము తదితరులు పాల్గొన్నారు.




గౌడ సంఘం నాయకులు పి హరిచరణ్ గౌడ్ ను కలిసి పరమార్శిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్ లు

## గౌడ సంఘం నాయకులు పి హరిచరణ్ గౌడ్‌ను పరమార్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, బుద్వేల్‌కు చెందిన పి హరిచరణ్ గౌడ్‌ను ఆదివారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి మాజీ చైర్మన్ కె.స్వామిగౌడ్‌లు పరమార్శించారు. ఇటీవల మలేషియా వెళ్లి తిరిగి వస్తుండగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాలు జారీ క్రింద పడిపోవడంతో పి. హరిచరణ్ గౌడ్ కు కాలికి గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామిగౌడ్ లు ఆయన నివాసానికి వచ్చి పరమార్శించి దైర్యం చెప్పారు.




## ఆరు నెలల బాలుడు రామ్ మరణానికి కారణమైన క్రేయాన్స్ హాస్పిటల్‌కు షోకాజ్ నోటీసులు ?

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

సరైన డాక్టర్లు లేకుండా వైద్య చికిత్సలు అందిస్తున్న బం డ్లగూడ సన్ సిటీ లోని క్రేయాన్స్ హాస్పిటల్స్ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో... తెలుపాలని ఆ హాస్పిటల్ యాజమాన్యానికి షో కాజ్ నోటీసులు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ లలితా దేవి తెలిపారు. రెండు రోజుల క్రితం క్రేయాన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు ఆరు నెలల బాలుడు రామ్ మరణించడంతో వివాదం నెలకొంది. తమ కుమారుడు ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే మరణించాడని బాలుని తల్లిదండ్రులు విష్ణువర్ధన్ రెడ్డి , అశ్వినిరెడ్డిలు ఆరోపిస్తు గొడవ కు దిగారు. దీనిపై స్పందించిన రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదివారం ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి విచారణ చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సోమవారం మరొక సారి చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్లు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ఎన్ క్రిష్ణ, డాక్టర్ వి. లక్ష్మీ కాంత్ రెడ్డి లతో పాటు మరి కొందరు విచారణ చేపట్టారు. విచారణ తర్వాత రామ్ కు ఇచ్చిన ఇంజక్షన్ గడువు ముగిసినది కాదన్నారు. అయితే ఆసుపత్రికి బాలుడు వచ్చిన సమయ ంలో ఆ బాలుని ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడంలో ఆసుపత్రి డాకర్లు విఫలమయ్యారన్నారు. సరైన వసతులు ఆసుపత్రిలో లేకపోవడం ఒకటైతే, ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అభిషేక్ ఒక్కరే ఉన్నారని, మరో డాక్టరు డాక్టర్ హరిత మాత్రమే సరియైన డాక్టరు అని అన్నారు. ఈ నేపథ్యంలో క్రేయాన్స్ ఆసుపత్రి పై ఎందుకు చర్యలు తీసుకోరాదో తెలుపాలంటు ఆసుపత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు అందజేసి చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా డీఎంహెచి డాక్టర్ లలితా దేవి తెలిపారు.

## స్వచ్ఛ ఆటో ఇంటికి వస్తుందా.. లేదా

### తెలుసుకోవడానికి ఇక మీదట ప్రతి ఇంటికి క్యూ ఆర్ కోడ్ స్కానర్లు

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందా..? లేదా అని తెలుసుకోవడానికి ఇక మీదట ఇం టింటికి క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను అంటిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టుగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని అత్తాపూర్, కూకట్పల్లి, ఎల్బీ నగర్ సర్కిళ్లలలోని ఒక్కొక్క ప్రదేశాన్ని ఎంపిక చేసి అక్కడ క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్ లను అంటిస్తున్నారు. అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ డివిజన్ లో 6,700 ఇళ్లకు క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లను అంటించే ప్రక్రియ ను ప్రారంభించారు. ఇప్పటి వరకు వెయ్యి ఇండ్లకు ఈ స్కానర్ లను అతికించినట్లు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి ఇంటి నుంచి క్రమంగా స్వచ్ఛ ఆటోలు చెత్త సేకరణ చేస్తున్నారా.. లేదా అని తెలిసే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండ ఎవరైన చెత్త ఇవ్వకుండ రోడ్లపైన పారవేస్తుంటే వారి వివరాలు కూడా తెలిసే అవకాశం ఉందన్నారు. క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే.. ఇంటి యజమాని పేరు, ఇంటి నెంబర్, కాలనీ, వీధి. ఇంటి ఫోటో తో సహ పూర్తి వివంరాలు కనిపిస్తాయన్నారు. అందుకోసం స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరించే కార్మికులకు కూడా శిక్షణ ఇచ్చామన్నారు. 100 రకాల సేవలను గ్రేటర్ పరిధిలోని ప్రజలకు అందజేయడానికి ప్రతి ఇంటిని జీఐఎస్ మ్యాపింగ్ చేసి డిజిటల్ డోర్ నెంబర్ ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం అందులో ఒక సేవ అయిన చెత్త సేకరణ ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిం చి అమలు చేయబోతున్నామన్నారు. ప్రజలు ఈ పథకం విజయవంతం కావడానికి సహకరించాల్లన్నారు.

## దేశ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా యూత్ కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన

### మేకల శిల్పా రెడ్డి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం) :**



మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి. చిత్రంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి, తదితరులు

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 20న జరిగిన అంతర్జాతీయ ఏ ఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా దేశ గౌరవాన్ని, భారత ప్రతిష్టను అంతర్జాతీయ వేదికపై తీవ్రంగా అవమానించేలా, దిగజార్చేలా కాంగ్రెస్ యూత్ నాయకులు చేపట్టిన అర్ధనగ్న నిరసన దేశ గౌరవాన్ని, భారత ప్రతిష్టను అంతర్జాతీయ వేదికపై తీవ్రంగా అవమానించిందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా తీవ్రంగా ఖండించింది. ప్రపంచ దేశాల ప్రముఖులు, టెక్నాలజీ రంగ దిగ్గజాలు హాజరైన వేదికపై షర్టు విప్పి కావాలనే గందరగోళం సృష్టించడం భారతదేశ ప్రతిష్టపై దాడి చేయడమేనని తీవ్రంగా తప్పుబట్టింది. ప్రపంచం భారత్‌ను టెక్నాలజీ లీడర్‌గా, ఏఐ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీగా గుర్తిస్తున్న సమయంలో ఈ విజయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలకు దిగిందని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి మండిపడ్డారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం డిజిటల్ ఇండియా, ఏఐ మిషన్లతో భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశగా ముందుకెళ్తుంటే, ఆ విజయాలను తట్టుకోలేకనే కాంగ్రెస్ ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతల ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ రోజు (ఫిబ్రవరి 23, 2026) హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు. దేశ గౌరవం, భారత సంస్కృతి, మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే కాంగ్రెస్ రాజకీయాలకు తగిన బుద్ధి చెబుతామని బీజేపీ మహిళా మోర్చా నాయకులు హెచ్చరించారు. అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను దిగజార్చే రాజకీయాలపై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారతదేశ గౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని, దేశ విలువలు, సంస్కృతి, ప్రజాస్వామ్య మర్యాదలకు విరుద్ధమైన రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకులు మేకల వనితా రెడ్డి తదితరులు స్పష్టం చేశారు.



పశు వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్ ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రొఫెసర్ లు

## పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ వెంకట రమణను అకారణంగా బదిలీ చేశారు

### ఆయనను తిరిగి మామునూరు లేదా హైదరాబాద్ కు తీసుకురావాలి

### తెలంగాణ ఎమ్మార్పీఎస్, విశ్రాంత ప్రొఫెసర్ డిమాండ్

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

వరంగల్ మామునూరులోని పశు పరిశోధన స్థానం (ఎల్ఆర్ఎస్) విభాగాధిపతి గా పనిచేస్తున్న ప్రొఫెసర్ వెంకటరమణను అకారణంగా కోరుట్ల కు బదిలీ చేయడం అన్యాయం అని తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఈ విషయమై సోమవారం రాజేంద్రనగర్‌లోని పీవీ నర్సింహ్మారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాశ్‌ను కలిశారు. వైస్ చాన్సలర్‌ను కలసిన వారిలో విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రసన్న కుమార్, ఉస్మానియ విశ్వ విద్యాలయం రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిరుకురి రాజు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు అన్నారు. ఒక వెటర్నరీ అసిస్టెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలాంటి విచారణ చేపట్టకుండ ఎంతో అనుభవం ఉన్న ప్రొఫెసర్‌ను బదిలీ చేయడమేమిటని ప్రశ్నించారు. సుదీర్ఘ కాలం పాటు మారుమూల ప్రాంతాలలో పనిచేసిన ప్రొఫెసర్ వెంకటరమణను కావాలనే కోరుట్లకు బదిలీ చేశారన్నారు. పనులు సరిగ్గా చేయకుండా, అవకతవకలకు పాల్పడుతున్న విషయంపై మందలించినందుకే ప్రొఫెసర్ వెంకటరమణ పై కక్ష పెంచుకుని తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుం దన్నారు. ఇటీవల కాలంలో బోయిగూడలో మెడిసిన్ విభాగంలో పనిచేస్తున్న ఓ ప్రొఫెసర్‌పై ఇలాంటి ఆరోపణలే వస్తే ఆయనను హైదరాబాద్‌కు బదిలీ చేశారని గుర్తు చేశారు. 20 సంవత్సరాల పాటు మారుమూల ప్రాంతాలలో పనిచేసిన ప్రొఫెసర్ వెంకట రమణను మామునూరులోనే కొనసాగించాలని, లేదా హైదరాబాద్‌కు తీసుకురావాలన్నారు. దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని వైస్ చాన్సలర్ చెప్పినట్లు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రసన్న కుమార్ తెలిపారు.

## హిమాయత్ సాగర్ వద్ద కాలిన గాయాలతో మరణించిన మహ్మద్ ఆమేర్‌ది ఆత్మహత్యే

### ఇన్స్ పెక్టర్ ఎం ముత్తు యాదవ్


**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో నిర్మాణుష్య ప్రాంతంలో కాలిన గాయాలతో మరణించి పడి ఉన్న మహ్మద్ అక్బర్ కుమారుడు మహ్మద్ ఆమేర్ (27) ది ఆత్మహత్యే అని రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ఎం ముత్తు యాదవ్ తెలిపారు. సీసీ పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేయగా, మహ్మద్ ఆమేర్ మోటార్ సైకిల్ పై పెట్రోల్ బాటిల్ తగిలించుకుని టోలిచౌకి నుంచి మొయినాబాద్, నార్సింగ్, లంగర్ హౌజ్, కాళీ మందిర్ తదితర ప్రాంతాలను తిరిగినట్లు తెలుస్తుందన్నారు. ఆ సమయంలో అతను ఒక్కరే ఉన్నారన్నారు. అతన్ని ఎవరు వెంబడించినట్లు ఆధారాలు లేవన్నారు. లంగర్ హౌజ్ బ్రిడ్జి దాటాక ఒక ఫాన్ షాప్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆపి అగ్గి పెట్టె కొన్నట్లు సీసీ పుటేజీలో తెలుస్తుందన్నారు. హిమాయత్ సాగర్ కు వచ్చాక అక్కడ నిర్మాణుష్య ప్రదేశం ఉండటంతో ద్విచక్ర వాహనాన్ని పార్కు చేసి తన వెంట తీసుకువచ్చిన పెట్రోల్ ను తీసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డటట్లు తెలుస్తుందన్నారు. ఈ సంఘటన పై ఇంకా విచారణ కొనసాగుతున్నదని రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ఎం ముత్తు యాదవ్ తెలిపారు.


## ఏడు రోజుల క్రితం ప్రత్యర్థుల చేతిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

ఈ నెల 17న రాత్రి అత్తాపూర్ సర్కిల్ శాస్త్రీపురం కాలనీలో రెండు గ్రూపుల మధ్య జరిగిన గొడవలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సయ్యద్ ముజమ్మిల్ హష్మీ (24) ఆదివారం రాత్ర మరణించాడు. ముజమ్మిల్ తో పాటు మరి కొందరిపై దాడి చేసిన కేసులో శాస్త్రీపురం కు చెందిన ఇబ్రహీం ఎలక్ట్రికల్ షాప్ యజమాని గౌస్, అతని కుమారుడు అల్తాఫ్, మజ్లిస్ నాయకుడు ఖదీర్, ఖలీల్ లను మైలార్దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి వారిపై పెట్టిన హత్యాయత్నం కేసును హత్య కేసు గా మార్చి దర్యాప్తు చేస్తున్నారు.



ఉప్పర్ పల్లి పిల్లర్ నెంబర్ 190 వద్ద



కాటేదాన్ శాంతినగర్ వద్ద రోడ్డు పై నిలచిన నీరు

## వర్షానికి రోడ్లపై నిలచిన నీరు

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

సోమవారం మద్యాహ్నం కురిసిన వర్షానికి రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని రోడ్లు జలమయ మయ్యాయి. పిల్లర్ నెంబర్ 190 ఉప్పర్పల్లి వద్ద రోడ్డు పై వర్షం నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. ట్రాఫిక్ స్తంబించిపోయింది. ఆరాంఘర్ నుంచి శివరాంపల్లి వెళ్లే దారిలో రోడ్డుపై వర్షం నీరు నిలచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉన్నట్లుండి వర్షం పడటంతో వాహనదారులు తడిసి ముద్దయ్యారు. కాటేదాన్ శాంతినగర్ లో వర్షానికి రోడ్లు చెరువులను తలపించాయి.

# రాష్ట్రంలో వెంటనే బిసి రక్షణ చట్టం తేవాలి

**రిటైర్డ్ డిజిపి పూర్ణ చంద్రరావు**

**కుమ్మెర ఘటన లో అబం శుభం తెలియని చిన్నారి చనిపోవడం బాధాకరం.**

**జాతీయ మానవ హక్కుల కమీషన్ సుమోటో గా కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి: పూర్ణ చంద్ర రావు.**

**ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి.**

**నివాళ్లు అర్పించిన పలువురు ప్రముఖులు**

**హైదరాబాద్ : ఫిబ్రవరి 23 ( ప్రభాత ఉదయం )**



సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి నివాళ్లులు అర్పిస్తున్నా రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్రరావు తదితరులు



సంత్ గాడ్గే జయంతి ని పురస్కరించుకొని నివాళ్లు అర్పిస్తున్న రిపోర్టర్ లు కోట్ల చంద్రకాంత్, సంగెం సూర్య రావు

అగ్ర వర్ణాల ఆధిపత్యం లో అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందడం బాధాకరమని, కుమ్మెర లాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కులపరమైన దాడులను నివారించేందుకు బి సి రక్షణ చట్టం తేవాలని అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ నేషనల్ కో- ఆర్డినేటర్, రిటైర్డ్ డిజిపి డా. పూర్ణ చంద్రరావు డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటన లో భాదితులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలని కోరారు. సోమవారం నగరంలోని డౌన్ టౌన్ మాల్ మీడియా సెంటర్ హాల్ లో బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్య రావు ఆధ్వర్యంలో జరిగిన సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలో రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్ర రావు ముఖ్య అతిథి గా పాల్గొని సంత్ గాడ్గే బాబా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ నాయకులు అంటే గాంధీ, నెహ్రూ, పటేల్ అనే ధోరణిలో మన చరిత్ర రాయబడిందని, బీసీ ఏస్సి, ఏష్టి, ముస్లింలకు ఆరాధ్య దైవం అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్, సంత్ గాడ్గే బాబా, బాపు జ్యోతి రావు పూలె, సావిత్రి బాయి, సాహు మహారాజ్ లాంటి వాళ్ళు నిజమైన జాతీయ నాయకులు అని తెలిపారు. నిమ్న కులం అయినా చాకలి కులం లో పుట్టిన సంత్ గాడ్గే బాబా బీసీ, ఏస్సి, ఏష్టి, ముస్లిం లకు మార్గదర్శకం అని అన్నారు. భారత రత్న బిరుదులకు గాడ్గే బాబాను మించిన సంఘ సమస్కార్త మరొకరు లేరని తెలిపారు. నేడు మహా నీయులను మర్చిపోయే విధంగా వయోజన విద్య పేరుతొ నేటి తరానికి అక్షరాలు నేర్పిస్తున్నారు తప్ప చరిత్ర ను మర్చి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బహుజనుల కోసం ఆహర్నిశలు కృషి చేసిన గాడ్గే బాబా లాంటి మహనీయుల చరిత్ర మన భావి తరాలకు అందించాలని సూచించారు. బాధాకరం ఏమిటంటే నేటి యువత పూటకో వేషం వేసే చిరంజీవి, బాలకృష్ణలను తమ తమ స్టార్స్ గా అంటున్నారని ఇంతకన్నా దుర్మార్గం ఏమైనా వుందా అని ప్రశ్నించారు. మనకు మన భావి తరాలకు నిజమైన స్టార్స్ సంత్ గాడ్గే బాబా, బాబా సాహెబ్ అంబేద్కర్, భాపు జ్యోతి రావు పూలె, సావిత్రి భాయ్, సాహు మహారాజ్ లని ఈ విషయాన్నీ బహుజన మేధావులు విరివిగా ప్రచారం చేయాలనీ కోరారు. ఆ మహనీయుల వలన నేడు రిజర్వేషన్లు దక్కించుకొని, సమాజంలో మనకు రావాల్సిన హక్కులను పొందుతున్నామని అన్నారు. బీసీ, ఏస్సి, ఏష్టి, ముస్లిం లలో చులకన భావన ఉండకూడదని, ఎవరో ఒకరు ముందడుగు వేసి నప్పుడే బహుజనులకు న్యాయం జరుగుతుందని, కులమే మూలమని అన్నారు. సమాజంలో అన్ని కులాలు సమానమని, కులాన్ని దాచుకోవడం మనల్ని మనమే మోసం చేసుకువాడమే అని అన్నారు. నేటికీ చాలా మండి బహుజనులు తమ తమ కులాలను బహాటంగా చెప్పుకోవడానికి కూడా ఇష్ట పడకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

**జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటో గా కేసు నమోదు చేయాలి.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కుమ్మెరా గ్రామంలో చాకలి కుటుంబం పై రెడ్డి సర్పంచ్ తన అనుచరులు చేసిన పాశవిక దాడిలో రెండు నెలలు పసిపాప చనిపోయిన ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకొని సుమోటో గా కేసు నమోదు చేయాలనీ రిటైర్డ్ డీజీపీ పూర్ణ చంద్ర రావు కోరారు.భాధిత కుటుంబానికి న్యాయం చేసి, నిందితులను కఠినంగా శిక్సించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖ ను ఆదేశించాలని కోరారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం భాధిత కుటుంబానికి తగిన నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్ట్ పోరం రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట్ కోట్ల చంద్రకాంత్, బీసీ సమాజ్ నాయకులు విజయ్ కుమార్, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ కుమార్, మట్టి మనుషులు సంపాదకులు నర్సింహా రావు, చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొని సంత్ గాడ్గే బాబా కు నివాళ్ళు లు అర్పించారు.



నాగర్ కర్నూల్ లో జరిగిన నిరసన ర్యాలీలో పాల్గొన్న పెండ్యాల శ్రీధర్

## రెండు నెలల పాప మరణానికి కారణమైన వారిపై హత్య కేసు నమోదు చేయాలి ; పెండ్యాల శ్రీధర్

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతర లో కుల వివక్షత చూపుతు ఆలయానికి వెళ్లిన వారిపై దాడి చేయడమే కాకుండ రెండు నెలల చిన్నారి మరణానికి కారణమైన కాంగ్రెస్ సర్పంచ్ తుకారం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డిలపై హత్య కేసు నమోదు చేయాలని రజక సంఘం గ్రేటర్ నాయకులు పెండ్యాల శ్రీధర్ డిమాండ్ చేశారు. రజక సంఘం రాష్ట్ర నాయకత్వంతో కలసి ఆయన సోమవారం నాగర్ కర్నూల్ వెళ్లి నిరసన లో పాల్గొన్నారు.



ప్లాస్టిక్ రహిత భారత్ కోసం ఎంఒయూ కుదర్చుంటున్న సంస్థ ప్రతినిధులు

## ప్లాస్టిక్ రహిత భారత్‌పై అవగాహన సదస్సు

**శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 23, (ప్రభాత ఉదయం)**

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా, ప్లాస్టిక్ రహిత భారత నిర్మాణమే లక్ష్యంగా అసేజ్ (ఏఎస్ఈజెడ్) సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని మాదాపూర్ శిల్పకళా వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసేజ్ గ్రీన్ కాన్సెర్ట్ ఫర్ ఏ ప్లాస్టిక్ ఫ్రీ ఇండియా పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ సుబ్బరామిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అసేజ్ ఇండియా ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ మురళి మెహన్, హైదరాబాద్ ఇంటిగ్రెటెడ్ ఎంఎస్ డబ్ల్యూ లిమిటెడ్ రిజనల్ డైరెక్టర్ మనోజ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం కోసం పలు కంపెనీలతో జీరో ప్లాస్టిక్ ఎంఓ యూ చేసుకున్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి కలుగుతున్న ముప్పును ప్రజలకు వివరించడం, దైనందిన జీవితంలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వహకులు వివరించారు. మన భావి తరాలకు స్వచ్ఛమైన పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సదస్సుకు హాజరైన నిర్వహకులు చెప్పారు. నగరలోని పౌరులు , యువత పర్యావరణ ప్రేమికులు దాదాపు రెండు వేల మంది ఈ సదస్సులో పాల్గొని ప్లాస్టిక్ రహిత భారత్ నిర్మాణంలో భాగస్వాములై అయ్యారు

## ప్రగతి నగర్1లో నెలకొన్న త్రాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను

# వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని, అధికారులను కలసిన ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి కొరత, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీని, వాటర్ వర్క్స్ అధికారులను కలిసి సమస్యలను వివరించారు. ప్రగతి నగర్‌లోని రోడ్ నెంబర్‌ఉ2, రోడ్ నెంబర్‌ఉ3, రోడ్ నెంబర్‌ఉ5 ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, అండర్ గ్రౌండ్ లైన్లలో తరచుగా సమస్యలు తలెత్తడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హరిశంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస రాజు, వివేకానంద నగర్ సెక్షన్ మేనేజర్ ప్రియాంకలతో కూడిన అధికారులను కలసి సమస్యలపై చర్చించారు. ప్రాంతంలో తక్షణ చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు మాట్లాడుతూ "ప్రజలకు తాగునీరు ప్రాథమిక అవసరం. ఎండాకాలం ప్రారంభమయ్యేలోపు సమస్యలను పరిష్కరించకపోతే ఇబ్బందులు మరింత పెరుగుతాయి" అని అన్నారు. చీఫ్ అడ్వైజర్ శ్రీరాముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, కోశాధికారి ఆర్. శంకర్ రావు, బాలరాజు, అనిత, వాణి తదితర కమిటీ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సమస్యలను గమనించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. స్థానికులు సమస్యల పరిష్కారంపై వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## నేడు షాపూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

శంషాబాద్, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సెక్షన్ పరిధిలోని షాపూర్ కలాన్ సబ్ స్టేషన్ పరిధిలోఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పెద్ద షాపూర్, గండిగూడ, గన్సిమియాగూడ, షాపూర్ తండా, బుర్జుగడ్డ తండా, మదనపల్లి , మదనపల్లి కొత్త తాండ, అల్లికోల్ తాండ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.



## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిద్దెల సురేందర్ రెడ్డి కుమారుడు హర్షిత్ రెడ్డి రిసెప్షన్ వేడుకలు

**హర్షిత్ రెడ్డి, వైష్ణవి రెడ్డి దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రముఖులు, కుటుంబ సభ్యులు**

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి, మాధవి రెడ్డి దంపతుల కుమారుడు హర్షిత్ రెడ్డి వివాహం వైష్ణవి రెడ్డి తో జరిగింది. సోమవారం రాత్రి శ్రీ మంత్ర కన్వెన్షన్ లో జరిగిన హర్షిత్ రెడ్డి వైష్ణవి రెడ్డి ల వివాహ రిసెప్షన్ వేడుకలకు ప్రముఖులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమదాస్ గౌడ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, పోలీస్ ఇన్స్పెక్టర్లు తిరుపతి, నరసింహ, వెంకట్ రెడ్డి, ప్రముఖ ఎక్సైజ్ కాంట్రాక్టర్ గుమ్మడి వెంగల్ రెడ్డి, సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, కొత్త రాజశేఖర్ రెడ్డి, చెరుకు అమరేందర్,సదాల వెంకటరెడ్డి, బిజెపి నాయకులు వై శ్రీధర్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, లతోపాటు పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.





అంజయ్య నగర్ డివిజన్ లో మౌలిక సదుపాయలు కల్పించాలని అధికారులకు వినతి పత్రం సమర్పిస్తున్న అంజయ్య నగర్ కాలనీ వాసులు.

## స్మశాన వాటిక మౌలిక సదుపాయాలు కల్పించాలి

**శేరిలింగంపల్లి : ఫిబ్రవరి 23, (ప్రభాత ఉదయం )**

మాదాపూర్ సర్కిల్ పరిధిలో గచ్చిబౌలి అంజయ్య నగర్ డివిజన్ మౌలిక సదుపాయాలు కల్పించాలని అసోసియేషన్ నాయకులు అంజనేయులు సాగర్ అద్వర్యం సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అంజయ్య నగర్ డివిజన్ సమస్యలను వివరించారు. అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డివిజన్ లో తిష్ట వేసిన సమస్యలను అధికారులకు వివరించారు. కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పైపు లైన్లు వేయాలని కోరారు. స్మశాన వాటికలో కనీస వసతులు లేవని పారిశుధ్య లోపం తోపాటు వీధి దీపాలు రోడ్లు తాగునీటి సదుపాయం లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించి, స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరారు. వేసవి ప్రారంభం కావడంతో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని, సిద్దిక్ నగర్, బంజారా బస్తి, పీజేఆర్ నగర్, రాజీవ్ నగర్, గుల్షన్ నగర్, బస్తీలలో నీటి కొరత లేకుండా అదనపు ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాలని కోరారు. సమస్యలపై తక్షణ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజల మౌలిక అవసరాల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సంతోష్, రాము, శ్రీను, భాస్కర్ రెడ్డి, జీ నరసింహ, తిరుపతయ్య సాగర్, రామకృష్ణ, భీం సాగర్, రాజేందర్ రెడీ, వీరేష్, విజేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్ ఎమ్మెల్యేకు నియత్ ఉంటే రాజీనామ చేయాలి

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కవిత

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో తెలంగాణ జాగృతి పోటీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం)**





బీఅర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి నీయ్యత్ ఉంటే రాజీనామా చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , మాజీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. సోమవారం గద్వాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంఘర్షణ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భవిష్యత్ లో ఓ రాజకీయ పార్టీ ని నిర్మించబోతున్నామని ఏ కార్యక్రమైన గద్వాల్ నుంచి ప్రారంభిస్తాము అని ఆమె అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అడవిలో అన్నకు..రైతన్నకు బయపడాల్సిన పరిస్థితి వచ్చిందని. ఇవ్వాల నక్సలైట్ అన్నలపై ప్రభుత్వాలు దాష్టికం ప్రదర్శిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు అని ఆరోపించారు. రైతులు వ్యవసాయానికి టైం కి యూరియా దొరకడం లేదు అని యూరియ బుక్ చేసుకోవాలంటే యాప్ తప్పని సరి మరి రైతులతో చిన్న ఫోన్ ఉంది అందరికి ఐ ఫోన్ కొని వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేశారు. యూరియా ఇచ్చే చేత కాక... కాంగ్రెస్ ప్రభుత్వానికి యూరియా ఇవ్వడానికి కొరివిలు పెట్టడంపై ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకుఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయలేదని కేవలం 25 లక్షల మంది రైతులకు మాత్ర మే రుణమాఫీ చేసిందని 15లక్షల మంది రైతులకు ఎగగొట్టిందన్నారు. ఇప్పటికీ రూ.50వేలు ఉన్న రైతులకు రుణమాఫీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండులక్షలరుపాయాల రుణమాఫీ వెంటనే చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇవ్వాల రాష్ట్రంలో రైతుభరోసా పథకం ఎన్నికల గిఫ్టుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎన్నికల ముందే రైతుభరోసా కిందా రైతులకు డబ్బులు జమ చేస్తుందని ఆమె వాపోయారు. ఎన్నికల సమయంలో మాత్రమే సీఎం రేవంత్ రెడ్డికి రైతులు గుర్తుకు వస్తానన్నారు. గద్వాల గడ్డమీద ఒక రకమైన రాజకీయం నెలకొందని గెలిచిన వారు అధికార పార్టీలోకి జంప్ కావడం ఆనవాయితిగా మారిందన్నారు. బీఅర్ఎస్ పార్టీ నుండి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి దమ్ము దైర్యం ఉంటే నువ్వు రాజీనామ చేసి పోటీ చేయాలని సవాల్ విసిరారు. నీతి నిజాయితీ లేని రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. ఇప్పటికీ గద్వాల ఎమ్మెల్యే బీఅర్ఎస్ పార్టీకి పార్టీ ఫండ్ కిందా నెల నెల డబ్బులు వేస్తున్నట్లు చెప్పుకోవడానికి గద్వాల్ ఎమ్మెల్యే కు ఇంకిత జ్ఞానం లేదా? తీసుకోవడానికి బీఅర్ఎస్ పార్టీకి సిగ్గు లేదా అని విమర్శించారు. నడిగడ్డలో తలాపున కృష్ణా, తుంగభద్ర నదులు పారుతున్న నడిగడ్డ ఎడారి తలపిస్తోందని అని అన్నారు. మా చిన్నప్పటి నుంచి నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు ఇంకానత్తనడకన నడుస్తున్నాయంటే నత్తలు కూడా సిగ్గుపడుతున్నాయని ఎద్దేవా చేశారు. బీఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రాజెక్టు విషయంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లాలో కులదురంహాకారంతో చిన్నారి మృతి చెందిన ఘటన అందరికి తెలిసిందే. ఇవ్వాల ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజ సమస్యల పై ప్రశ్నించడానికి మరో కొత్తపార్టీ అవతరించాలల్సిన ఆవశ్యకం ఉందని, జాగృతి ఆధ్వర్యంలో స్థాపిస్తున్న కొత్త పార్టీకి మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. గద్వాలలో అత్తా లేదా అల్లుడే ఎమ్మెల్యేలుగా ఉంటున్నారని అత్తా అల్లుడు అన్నీ పార్టీలు మారిన బహుజన బిడ్డలు పోటీ చేయడానికి ఏ పార్టీ అవకాశం ఇవ్వడంలేదని, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నడిగడ్డలో ఒక ఆయుదాని నూరుతున్నామని, కొత్తగా వచ్చే రాజకీయశక్తి నడిగడ్డకు వజ్రాయుధమవుతుందని అన్నారు. ఇక్కడి నుంచే మార్పు మొదలవుతుందని అన్నారు. తెలంగాణ జాగృతి నుంచి గొంగళ్ల రంజిత్ ఎమ్మెల్యే కావడం పక్కా అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జాగృతి అభ్యర్థులు బరిలో ఉంటారని, వారిని గెలిపించాలని కోరారు. 'ఎలక్షన్ అనంగానే అత్త, అల్లుడు వస్తారు.. మూటలు ముల్లెలు తీసుకొని దిగుతారు.. వాలిచ్చే డబ్బులు మీ నెత్తి కొట్టి సంపాదించనవే అని వాటిని తీసుకోండికాని ఓటు మాత్రం తెలంగాణ జాగృతికి, రంజిత్ చెప్పిన మనుషులకు ఓటు వేయాలి' అని సూచించారు.తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భవించకముందే నారాయణపేట జిల్లాలో సర్పంచ్ పదవిని గెలుచుకుందని ఆమె అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో వడ్డేపల్లి మున్సిపాలిటీనే కైవసం చేసుకుందని సంతోషం వ్యక్తం చేశారు. వాళ్లు మనతో ఉన్నారా లేదా..? అనేది లెక్క కాదు.. పడ్డెపల్లిలో జాగృతి జెండా ఎగురంగానే సీఎం రేవంత్ రెడ్డి వారిని పిలిచి వాళ్లకు కండువాలు కప్పడం ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాలు అని ఆమె అన్నారు. కృష్ణ, తుంగభద్ర నీళ్లు మన పంట పొలాలకు చేరాలనే ఆకాంక్షతోనే జాగృతి పోరాడుతుందని ఆమె తెలిపారు. అంతకుముందు రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గద్వాలలో 70 ఏండ్ల బంగ్లా పాలనతో అభివృద్ధి చెందలేదన్నారు. గద్వాలలో మూడు పార్టీలను అత్తా అళ్లులు పంచుకున్నారని, బహుజన బిడ్డలను రాజకీయంగా ఎదగనీవడం లేదన్నారు. గద్వాలలో అత్తా అల్లుడు రాత్రిరాత్రికే పార్టీలు మారుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయిన డీకే అరుణ అధికారాన్ని వదులుకోలేక రాత్రికి రాత్రే ఢిల్లీకి పోయి కమలం పువ్వు గుర్తు వేసుకొని వచ్చిందన్నారు. బీఅర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధికారం లేక ఆరు నెలలు గడవక ముందే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి కండువా వేసుకున్నాడని అన్నారు. ఎందుకోసం పోయినారు అంటే, 'అభివృద్ధి కోసం పోయినాం' అంటాడు అల్లుడు. గద్వాల ఎమ్మెల్యే ఏం అభివృద్ధి కోసం పోయినావు? గత పదేళ్లు నువ్వు అధికారంలో ఉన్నటువంటి పార్టీలో ఉన్నావు కదా! ఈ పదేళ్ల లోపల ఎన్ని రోడ్లు వేసినావు? ఎన్ని స్కూళ్లు తెచ్చినావు? ఎన్ని కాలేజీలు తెచ్చినావు? రైతులకు ఏమి చేసినావు? ఎన్ని రోడ్లు వేసినావంటే దానికి సమాధానం చెప్తాలేదు అని ఆరోపించారు. మాకు ఊహ తెలిసినప్పటి నుంచే నెట్టెంపాడు ప్రాజెక్ట్ మీద ఓట్లు దండుకుంటున్నారు కాని ఇప్పటి వరకు నెట్టెంపాడు ప్రాజెక్టు మీద ఆదారపడిన పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరందించలేదన్నారు. నడిగడ్డలో సీడ్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు. సీడ్ పత్తి రైతులకు డబ్బులు ఇవ్వక అప్పులో కూరుకపోతున్నారని అన్నారు. గత ప్రభుత్వాలను చూసినం, గతంలో ఉన్నటువంటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని చూసినం, గతంలో అహంకార పాలన చూసినం."రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జాగృతి పార్టిని ఆదరించాలన్నారు. అనంతరం అనంత ఫంక్షన్ హాల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు గద్వాల పురవీధుల గుండా వారు నడుచుకుంటూ వెళ్లారు. రైతాంగ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు, నడిగడ్డ హక్కులపోరాట సమితి నాయకులు, రైతులు పాల్గొన్నారు



కార్మికులకు లేబర్ కార్డులను ఒప్పించడానికి దరఖాస్తు చేయిస్తున్న సీపీఐ నాయకులు

# కార్మికులందరు లేబర్ కార్డులు తీసుకోవాలి

## కన్యగారి నర్సింహ్మారెడ్డి

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం):**

భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు అందించే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరు తీసుకోవాలని సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సిం హ్మారెడ్డి అన్నారు. బుద్వేల్ లోని సీపీఐ కార్యాలయంలో కార్మికులకు లేబర్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించి ప్రతి ఒక్కరు కార్డు కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించారు. ఈ శ్రమ్ కార్డు పేరుతో ఇచ్చే లేబర్ కార్డు ఉంటే ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సదుపాయాలను పొం దుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జె ఆనంద్ గౌడ్, జె విజయానంద్ గౌడ్, సయ్యద్ ఖాజా, జి.సత్యం, జె సదానందంగౌడ్, శ్రీరాములు, మధు లు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో నిరసనలో పాల్గొన్న బీజేపీ నాయకులు

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి అన్యాయం

**బుద్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై దాడి తో పాటు, బాన్సువాడలో రిలియన్స్ మార్ట్ లో దుర్గా దేవీ పాట ను ప్లే చేసినం దుకు ఒక హింధు మహిళను అసభ్యంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తు సోమవారం బీజేపీ నాయకులు ఆరాం ఘర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ చర్యలు అత్యంత దురదృష్టకరమైన, ప్రజా స్వామ్యానికి వ్యతిరేకమైన చర్యలు అన్నారు. ప్రజా సంబంధాలు కొనసాగించే ప్రజా ప్రతినిధి కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రజా స్వామ్యం పైనే దాడి చేసినట్లు అని అన్నారు. ఈ సంఘటనలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బాన్సువాడ లో రిలయన్స్ మార్టులో ఒక హింధు మహిళ దుర్గాదేవీ పాట ను ప్లే చేసినందుకు ఆమె తో అసభ్యంగా ప్రవర్తించడం, అదేంటని అడగటానికి వెళ్లిన కుటుంబ సభ్యునిపై దాడి చేయడం బాధాకరమన్నారు. ఈ విషయాలు సామాజిక ఐఖ్యతకు విఘాతం కలిగించే విషయాలన్నారు. ఈ సంఘటన లకు నిరసన తెలపడానికి బాన్సువాడ వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ను అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. దానికి నిరసనగా సోమవారం ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన చేపట్టడం జరిగిందన్నారు. నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్, గోల్కొండ గోషామహల్ నియోజకవర్గం ఇంచార్జి వై.శ్రీధర్, రాజేం ద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి ఎం కొమురయ్య. ఎస్సీ మోర్చా చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ జోగి రవి, నాయకులు అడికె రాజు, కె నరేందర్ రెడ్డి, భిక్షపతి యాదవ్, లక్ష్మీనారాయణ. రాచూరి రాజశేఖర్, కోరని సదానంద్, నవారు మురళీధర్ రెడ్డి, పసుపుల సందీప్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

## నూతనంగా ఏర్పడిన సైబరాబాద్‌ను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**



మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లని, కూకట్ పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాలను అరికట్టాలని, రోడ్ల మరమత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరమ్ నాయకులు

# ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కలిసిన ఏఎంసి చైర్మన్‌ల ఫోరం

## వ్యవసాయ మార్కెట్‌లను మరింత అభివృద్ధి చేయాలని కోరిన ఏఎంసి చైర్మన్‌ల ఫోరం

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు (రాజకీయ వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ని సోమవారం గచ్చిబౌలి లోని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల సమస్యలు ,మార్కెట్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయాలను వారి దృష్టికి తీసుకువెళ్లిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ల చైర్మన్ ల ఫోరం నాయకులు. అదేవిధంగా రాష్ట్ర సచివాలయంలో సురేందర్ కుమార్,(డైరెక్టర్ వ్యవసాయ శాఖ తెలంగాణ) ని కలిసి పెండింగ్ లో ఉన్న ఔట్ సోర్స్ (తాత్కాలిక ఉద్యోగుల) జీతాలు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న బిల్లు చెల్లించాలని ప్రభుత్వ అధికారులను కోరిన ఫోరం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఎంసి చైర్మన్ ల ఫోరం అధ్యక్షులు గంగా రెడ్డి (నిజామాబాద్), గౌరవ అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి(గడ్డి అన్నారం), ప్రధాన కార్యదర్శి నరసింహా యాదవ్ ( మేడ్చల్), ఉమ్మడి జిల్లాల ఏఎంసి చైర్మన్ లు పుష్పా రెడ్డి(కూకట్ పల్లి), బనుక శివరాజ్ యాదవ్ (జనగామ), చెందుపట్ల రాజిరెడ్డి(పరకాల), రాణి రవీందర్ (కమలాపూర్), నల్లా అండాలు శ్రీరామ్(కోడకండ్ల), శ్వేతా వెంకట్(చేర్యాల), రమేష్(మద్దూర్), రాజు, వివిధ ఏఎంసి ల చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సెక్యూరిటీ గార్డ్ కార్మికురాలికి రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలోని "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మహిళా సెక్యూరిటీ సరిత కార్మికురాలు కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. మహిళా సెక్యూరిటీ సరితకి రావలసిన గత సంవత్సరం 2025 సెప్టెంబర్ నెల మొత్తం వేతనం19500/-" రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఎస్ ఆర్ ఎఫ్, సెక్యూరిటీ మేనేజ్ మెంట్ మహిళా సెక్యూరిటీ కి వేతనం ఇవ్వకుండా మహిళా సెక్యూరిటీ అని చూడకుండా కార్మికురాళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ మహిళా కార్మికురాలు కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి మహిళ సెక్యూరిటీ సరిత కి, గత సంవత్సరం "19500" వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, కార్మికురాలు సరితకి రావాల్సిన వేతనాన్ని ఇప్పించారు. మహిళా సెక్యూరిటీ కార్మికురాలు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పెత్తందారుల దాష్టికానికి పసిపాప బలి



దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి**

**టిఆర్విఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి మదార్**

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శేఖర్**

జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం): జనగామ జిల్లా కేంద్రం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తుటి దేవ దానం అధ్యక్షత వహించగా,, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏదునూరి మదార్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల శేఖర్ మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం రోజున మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపడికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని వారు అన్నారు. కుటుంబ సభ్యులు మాపై దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్ళపై పడి దండం పెట్టారు. కీర్తి తన రెండు నెలల బిడ్డను పెత్తందారు శ్రీనివాసరెడ్డి కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. దీనితో ఆ బిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని వారు అన్నారు. ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. దోషులను కఠినంగా శిక్షించకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని, పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రోజురోజుకి అగ్రకుల పెత్తందారులు అత్యంత వెనుకబడిన రజకులపై దాడులు చేస్తూ హత్యలు గావించే స్థాయికి అగ్రకులస్తులు ఉన్నారని, నెలలు నిండిన పసిబిడ్డని నిర్దాక్షణంగా దుర అహంకారంతో హత్య చేయడం దుర్మార్గపు చర్య నిందితులని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి నష్టపరిహారాన్ని అందించాలని, రాష్ట్రంలో రజకులపై దాడులను ఇలాంటి అరాచకాలను అడ్డు ఆపేందుకు రజకులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొలిపాక నరసింహులు, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మామిడాల రజిత రాజు, ఆవాజ్, జిల్లా కార్యదర్శి ఎండి. హజార్, మిమలాపురం ఎల్లయ్య, చల్లగురుగుల పరుశురాములు, ఉల్లెంగుల కృష్ణ, ఏదునూరి సారయ్య, ఉల్లెంగల చంద్రశేఖర్, యామంకి రాదు, సాత పెల్లి కరుణాకర్, ఎల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, పట్టణ కార్యదర్శి శ్రావణ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పాము శ్రీకాంత్, నక్క మంజుల, గడ్డం చంద్రకల, శేరిగిరి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు



## మంచుప్పుల గ్రామ సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్‌లపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజావాణిలో పిర్యాదు చేస్తున్న సంపత్ కుమార్

**ప్రజావాణిలో పిర్యాదు చేసిన వార్డు సభ్యుడు గోగుల సంపత్ కుమార్**

**పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినా.. పట్టించుకోని ఎస్ఐ**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

జిల్లాలోని పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ భర్త బోలగాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ దాసాని ఉప్పలయ్య లు గ్రామ 5వ వార్డు సభ్యుడు గొలుసుల సంపత్ కుమార్ పై దాడి చేసి, ఎస్సి మాదిగ లం.. కొడుక అని దుర్భాషలాడిన వారి పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ కు పిర్యాదు చేశారు. దళిత వార్డు సభ్యుడి పై స్థానిక సర్పంచ్ భర్త బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఉప సర్పంచ్ లు మంచుప్పుల గ్రామ పంచాయతీలో పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య దాడి జరిగిందన్నారు. గ్రామ ప్రజల చేత ఎన్నికైన మహిళా సర్పంచ్ స్థానంలో ఆమె భర్త హాజరై తానే సర్పంచ్ అన్నట్లుగా వ్యవహ రించడం దారుణమన్నారు. స్థానికంగా నూతన గ్రామ పంచాయతీ భవనంను ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభం జరగాలని కాంగ్రెస్ దళిత వార్డు సభ్యుడు గోగుల సంపత్ కుమార్ ప్రశ్నించగా మీకు కోరం లేదు, ఏమి చేస్తారో చేసుకోండి అంటూ దూషణలకు దిగడంతో పాటు బిఆర్ఎస్ సర్పంచ్ భర్త, ఉప సర్పంచ్ లు కలిసి దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. దళిత ప్రజా ప్రతినిధి పై జరిగిన ఈ దౌర్జన్యం తీవ్రంగా ఖండించదగినదని వెంటనే కేసు నమోదు చేసి బాధ్యుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవా లని మేము డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యుడు పడమటింటి భాస్కర్ పాల్గొన్నారు.





## నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలోని జాతరలో జరిగిన ఘటన అత్యంత దుర్మార్గం

**దాడికి పాల్పడిన ఎనిమిది మంది పైన తక్షణమే మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలి.**

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు**

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

గద్వాల జిల్లా రజక సంఘం, మాజీ కౌన్సిలర్ రజక జయశ్రీ నరసింహులు ఆధ్వర్యంలో కలెక్టర్ రేట్ వరకులి భారీగా చేపట్టిన నిరసన ర్యాలీకి మద్దతుగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ మద్దతు తెలిపారు. పల్లయ్య చాకలి కులానికి చెందిన వారిని గుడిలోకి వెళ్ళానియ్యకుండా దాడి చేసి పసిబిడ్డను కాలితో తన్ని చంపిన నిందితులపై ఎందుకు మర్డర్ కేసు నమోదు చేయలేదు అని డిమాండ్ చేసారు.ఈ ఘటన చాలా దురదృష్టకరం సమాజం తలదించుకునే ఘటనమరణించిన పచ్చిపాపకు నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో అకారణంగా చాకలి చంద్రకళ మహిళా కుటుంబం పైన దాడి చేసి పాప కారణానికి కారకులైన 8 మంది కాంగ్రెస్ గుండాల పైన మర్డర్ కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని అని అన్నారు.అధికార బలం కులాహంకారంతో కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు అతని వర్గీయలు దాడి చేయడం చాలా అత్యంత బాధాకరం అని అన్నారు.కాంగ్రెస్ పాలనఅంటే నే అరాచకం.బాధ్యుల పట్ల రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థనే ఇంతవరకు నిందితులను పై మర్డర్ కేసు నమోదు చేయకపోవడం అంటే కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలకడమే అని అన్నారు. పోలీస్ వ్యవస్థ పైన ప్రజలకు సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యుల పట్ల న్యాయం చేయాలని అన్నారు.తక్షణమే మరణించిన పసిపాపకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని మరియు ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పార్టీల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజావాణికి 64 ఫిర్యాదులు





**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం ఇంచార్జి జిల్లా అధ్యక్షులుగా కాపులకుంట సుధాకర్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

మున్నూరు కాపు సంఘం జిల్లా కమిటి కాలపరిమితి ముగియడంతో జిల్లా అధ్యక్షులుగా ఉన్న జి.వేణుగోపాల్ తన పదవికి రాజీనామ చేశారు. దీంతో తాత్కాలిక అధ్యక్షులుగా కాపులకుంట సుధాకర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులను బాణాల కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేసి, త్వరలో నూతన కమిటి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎంసి నల్లారెడ్డి, జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, స్వామి,కొత్త గణేష్,అనంద్ రెడ్డి, పెద్దొడ్డి నారాయణ, ఎల్కోటి విజయ భాస్కర్,తిప్పారెడ్డి, ధర్మవరం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పందుల సంచారణ నివారించాలి

**పురాతన శివాలయాన్ని కాపాడండి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

గట్టు మండల కేంద్రంలో గల అతి పురాతనమైన వీరభద్ర స్వామి శివాలయాన్ని కాపాడాలంటూ గట్టుకు చెందిన భక్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. శివాలయం పక్కన ఉన్న ఖాళీ జాగలో కొందరు అక్రమంగా గుడిసెలు వేసుకున్నారు. కొన్ని రోజుల తర్వాత ఇండ్లు కట్టుకోవడంతో పాటు పందుల గూడు పందుల గూడు ఏర్పాటు చేయడంతో. ఆలయంలో పందులు సంచరిస్తున్నాయని, దీని వల భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో బీసీ కాలనీలో ఒకోకరికి ప్లాట్లు ఇవ్వడం జరిగిందని, ఆలయం పక్కన వీరిని ఖాళి చేయాలని గత సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ లు మొరపెట్టుకున్నా ఖాళీ చేయడం లేదన్నారు. భక్తుల అసౌకర్యానికి ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## గణేష్, చంద్రకళ, మౌనికలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కుమ్మెర గ్రామంలో ఆందోళన చేసిన రాష్ట్ర రజక సంఘం నాయకులు**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ చాకలి కులస్తులైన గణేష్ చంద్రకళ మౌనిక లపై దాడికి పాల్పడిన వారిని వెంటనే పోలీసులు గుర్తించి కేసు నమోదు చేయాలని రాష్ట్ర రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పసిబిడ్డను చంపిన సర్పంచ్ తుకారాం రెడ్డి,సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మధు రెడ్డి పై మర్డర్ కేసు చేసి వెంటనే అరెస్టు చేసి వారికి న్యాయం చేయాలని నాగర్ కర్నూల్ అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర రజక సంఘ నాయకులు అందరూ కలిసి ఆ కుటుంబానికి సంఘీభావం తెలిపారు. కొమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష చూపుతూ ఆలయానికి వెళ్లిన వారిపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని హత్య చేసిన కాంగ్రెస్ సర్పంచ్ తుకారం రెడ్డి సతీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధు రెడ్డి పైన మర్డ కేసు పెట్టి వారిని వెంటనే అరెస్టు చేయాలని వారిని జైలుకు పంపిస్తారని వారికి అండగా తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ బొమ్మ రాజు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హైదరాబాద్ రజక సంఘం నాయకులు పెండ్యాల శ్రీధర్ , జూపల్లి నర్సింగ్ రావు , జూపల్లి రాజశేఖర్ గారు బొమ్మరాజు నరసింహ , వల్లూరి శ్రీనివాస్ సింగారం మురళి , జ్ఞానేశ్వర్ , తుక్కుగూడ శీనన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి అండగా ఉంటామన్నారు.

## ఇంటర్ హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

**బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**



ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ ఎస్ వి నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు. హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యా ర్థులకు దగ్గరుండి హాల్ టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి మేరకు ఇప్పిం చారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని యజమాన్యాలకు డిమాండ్ చేశారు. ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని, లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలకు హెచ్చరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608